# దేవాలయాల అభివృద్ధికి విరాళం

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి





**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలో దేవాలయాల అభివృద్ధికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విరాళం అందజేశారు. కాజిపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ కాశీ విశాలాక్షి విశ్వనాథ గణపతి నూతన దేవాలయానికి ?1,01,116, అలాగే సోలక్‌పల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి ?40,000 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికతను ప్రోత్సహించేందుకు, దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.నియోజకవర్గ ప్రజలు భగవంతుడి కృపతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం ఆయా దేవాలయాల నిర్వాహకులు గోవర్ధన్ రెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాజిపల్లి, సోలక్‌పల్లి, గ్రామస్థులు నాయకులు హాజరైనారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సత్యనారాయణ, జనార్ధన్,మాజీ ఎంపిటీసి ప్రభాకర్ రెడ్డి,రాజేష్,భోజి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ ,శ్రీధర్, యాదగిరి ,వీరస్వామి, పాల్గొన్నారు.

# అప్పులు చేసి పనులు చెయిస్తున్న కార్యదర్శులు

**బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు**
**ఏడాదిగా కొనసాగుతున్న పల్లెల్లో ప్రత్యేక పాలన**
**నిలిచిన ఆర్థిక సంఘం నిధులు**
**బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు**
**నిధులు లేక గ్రామ పంచాయతీల్లో**
**కొంటుబడిన అభివృద్ధి...**




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు):**అభివృద్ధిలో కొంటుపడ్డాయి.ఏడాదికి పైగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పైసా నిధులు విడుదల కాకపో వటంతో పంచాయతీల నిర్వహణ భారం కార్యదరులపై పడింది. ఇటీవల మెదక్ మండలంలోని ఓ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి తన మెడలోని బంగారు గొలుసును బ్యాంకులో కుదు వపెట్టి రూ.1.50 లక్షలు తీసుకున్నాడు. ఆ డబ్బు లతో తను విధులు నిర్వర్తించే పంచాయతీ నిర్వహిణను నెట్టుకొస్తున్నారు. ఈ సమస్య ఆ ఒక్క కార్య దర్శిది కాదు... ప్రస్తుతం జిల్లాలోని అన్ని పంచాయతీ కారదర్శులది.జిల్లా వ్యాప్తంగా మొత్తం 490 గ్రామ పంచాయతీలు..ఉండగా..80 పైగా మెజర్ గ్రామ పంచాయతీలు, వందల సంఖ్యలో చిన్న పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన వెంటనే ప్రభుత్వం పలు శాఖలోని ఉన్నతాధికారులను గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి చేతులు దులుపుకుంది. ప్రస్తుతం పాలకమండలి లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన విడుదల చేయాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు విడదల చేయడం లేదు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతి నెల రావాల్సిన ఎస్ఎఫ్ సీ నిధులు ఆగిపోయాయి. అయితే గతేడాది సెప్టెంబర్లో స్వచ్ఛదనం... పచ్చదనం కింద ప్రతి పంచాయతికి రూ.50 వేల చొప్పున నిధులు విడుదల చేసింది. దీంతో కొంతమేర ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని భావించిన పంచాయతీ కార్యదర్శులు, ఆ నిధులను ట్రెజరీ అకౌంట్లో అమచేశారు. వాటిని విత్ డ్రా చేసుకుందామంటే, అకౌంట్లు ఫ్రీజింగ్లో ఉన్నాయని వాపోతున్నారు. పన్నులు వసూలైనా....మేజర్ పంచాయతీలతో పాటు పరిశ్రమలు ఉన్న గ్రామాల్లో ప్యాక్టరీల నుంచి సెస్, వృత్తి పన్నులు, షాపుల అద్దెలు, లైసెన్స్ ఫీజులు, ఇంటి పన్నులు, ఇతర రూపాల వచ్చే పనులను వసూళ్లు చేసినప్పటికీ వాటిని నేరుగా వినియోగించుకొనికి వీల్లేదు. వాటిని సైతం ట్రెజరీలో జమ చేశాక పంచాయతీ అకౌంట్లో జమ చేయాల్సి ఉంటుంది. అవసరాన్ని నిమిత్తం వాటిని ఉపయోగించుకోవాలనుకుంటే చెక్కు రూపంలో ఆన్లైన్ ద్వారా చేసుకో వాలి, కానీ ట్రెజరీలో జమ చేసిన వెంటనే ఫ్రీజింగ్ వస్తోందనిదీంతో పన్నులు వసూలైనా గ్రామాల్లో సైతం ఆర్థిక వెతలు తప్పడం లేదని కార్యదర్శులు వాపోతున్నారు. ముఖ్యంగా ట్రాక్టర్ల డీజిల్, వీది లైట్ల ఏర్పాటు, పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్, క్లీనింగ్ పౌ దర్, నల్లాల లీకేజీలకు మరమ్మతులు.. ఇలా గ్రామాల్లో అత్యవసరం కోసం ఖర్చు చేసే ప్రతి పైసా పంచాయతీ సెక్రటరీ భరిస్తున్నారు. కాగా కలె క్టర్తో పాటు జిల్లాస్థాయి అధికారులు నిత్యం ఏదో ఒక పల్లెను సందర్శిస్తున్నారు. వారు గ్రామాలను సందర్శించినప్పుడు ఏ సమస్య కనిపించినా, గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నామని ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేసినా, అధికారులు కార్యదర్శు లను మందలిస్తున్నారు. నిర్వహణకు నిధులు లేవని, నిధులు విడుదల చేసిఈ సమస్యపై తమకు ఊరట కలిగించాలని పలువురు కార్యదర్శులు కోరుతున్నారు

# జీఎస్టీ రాబడిలో చివరి స్థానంలో తెలంగాణ ప్రభుత్వం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**జీఎస్టీ రాబడిలో చివరి స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జిఎస్టి 15% వృద్ధి ఉంటే దాన్ని పేర్కొన్నారు. అనుభవం లేని నిర్ణయాల వల్ల రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి పోతుందని ఆయన తెలిపారు. తెలంగాణలో జీఎస్టీ వసూలు మొదటిసారిగా గత సంవత్సరంతో పోలిస్తే ఒక పర్సెంట్ కంటే తక్కువకు పడిపోయిందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. బి ఆర్ ఎస్ పాలనలో ప్రతి సంవత్సరం జీఎస్టీ వసూలు కనీసం 15% మృతిని నమోదు చేస్తుండేది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలన ఆర్థిక అభివృద్ధికి గొయ్యి తీసి పాదరేశారు అనే సామెతలు దేశంలోని అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి అంటే చివరి దశకు పదేశారని ఆయన తెలిపారు. అనుభవం లేని నిర్ణయాల వల్లే తెలంగాణ ఆర్థిక రంగంలో వెనుకకు రాష్ట్ర రాబడులు రాకుండా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే తెలిపారు. బి ఆర్ ఎస్ హాయంలో రాకెట్ వేగంతో ఆదాయం వృద్ధి పెరిగిందని ఆయన తెలిపారు కాంగ్రెస్ పాలనలో కీలక రంగాలు దెబ్బ తిన్నాయి వాటి ప్రభావంతో జిఎస్టి వృద్ధి స్తంభించింది.ఎన్నిసార్లు ఆయన ఇతర దేశాలు తిరిగిన సీఎం ఉట్టిదేనని చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.సీఎం ఢిల్లీకి తిరగడమే సరిపోతుంది అసలు జీఎస్టీ గురించి పెట్టుబడుల గురించి పట్టించుకోవడం లేదని తెలిపారు. సీఎం సీఎంగా కనిపించడం లేదని రంగులు మార్చే ఊసరవెల్లిలా కనిపిస్తున్నారని తెలిపారు,

ఢిల్లీ టు హైదరాబాద్ హైదరాబాద్ టు ఢిల్లీ అంటూ తిరగడమే తప్ప తెచ్చింది ఏంలేదని ఆయన తెలిపారు.

# రైతులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి భారతీయ కిసాన్ సంఘం



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**సంగారెడ్డిలో భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో జరిగినటువంటి రైతుల వేదిక లో మాట్లాడుతూ, రైతులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని భారతీయ కిసాన్ సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి అన్నారు. సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం సంగారెడ్డి లోని భారతీయ కిసాన్ సంఘ భవనంలో నిర్వహించారు. జొన్న పంట విస్తీర్ణం పెరిగినందున కొనుగోలు కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని కోరారు. ఏ పంట వేసిన కేంద్రాలు మాత్రం తక్కువగా ఉన్నాయి ప్రభుత్వాలు దీటుగా పనిచేయడం లేదని కిసాన్ అధ్యక్షుడు అంజిరెడ్డి తెలిపారు. వారు ఓట్లపుడే కనిపిస్తారు తప్ప మళ్ళీ ఏ దానికి రారని ఆయన గుర్తు చేశారు. చెరుకు మద్దతు ధర ఇవ్వమని ఎన్నిసార్లు తిరిగినా ఆ యొక్క పంట కూడా మద్దతు ధర ఇవ్వకుండానే క్రషింగ్ అయిపోయిందని ఆయన గుర్తు చేశారు. ఉన్నటువంటి పంటలకు మద్దతు ధరలు ఇచ్చి అలాగే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంట పండిస్తే కూడా ప్రభుత్వంతో కష్టమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రధాన పంటలైన వరి జొన్న మొక్క చెరుకు వంటి పంటలకు ప్రభుత్వం విస్తీర్ణం పెరిగిన పెరగకపోయినా మద్దతు ధరలు ప్రకటించి ఉండాలని ఆయన కోరారు. రైతులు ఐక్యంగా ఉంటేనే మన సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు అలాగే రైతులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ చెల్లింపులు సులభతరం

**మేడ్చల్ పట్టణ కమిషనర్ నాగిరెడ్డి**
**మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ**





**మేడ్చల్ వాస్తవ తెలంగాణ :** మేడ్చల్ మున్సిపాలిటీ మేడ్చల్ పట్టణ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం ఆదేశాను సారం మేడ్చల్ మున్సిపల్ ప్రత్యేక అధికారి మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ బట్టు నాగిరెడ్డి తెలియజేయడం జరిగింది.2020 సంవత్సరంలో రూ 1000 చెల్లించి ఎల్ ఆర్ ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాటు యజమానులకు మార్చ్ 31వ తేది లోగా పూర్తి ఫీజు చెల్లించిన 25% రాయితీ లభిస్తుందని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలియజేసారుఈ స్కీం పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

ఫోన్ నెం :- 6281453929,8886589563

# ఇమాంపూర్ లో రేణుకా ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు

**మాజీ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్**
**ఆధ్వర్యంలో అన్నదానం...**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇమాంపూర్ గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రోజున రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా కన్నుల పండుగల నిర్వహిం చారు. తాజా మాజీ మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గ్రామ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమాంపూర్ గ్రామ గౌడ సంఘం నాయకులు, సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ నరేందర్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**జిన్నారం మండలం మంగంపేట గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నరేందర్ ఇటీవల ప్రమాదవశాత్తు భవనం పై నుంచి పడిపోయి గాయపడ్డారు.స్థానిక నేతల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా నరేందర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనకు ధైర్యం చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

# కొత్తపల్లి లో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

### సహాయం చేసి మానవత్వం చాట్టుకున్న శివయ్య గూడెం జగన్మోహన్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం లో కొన్ని రోజుల కిందట కొత్తపల్లి లక్ష్మాపూర్ బిక్షపతి మానెమ్మ నివసిస్తున్న పురి గుడిసె పూర్తిగా విధ్వంసం అయింది ఈ విషయం తెలుసుకున్న శివయ్య గూడెం జగన్మోహన్ రెడ్డి ముందుకొచ్చి మంచి మనసుతో 5000/- రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, సూరారం మహేష్,ఆగం ఆంజనేయులు,నీరుడు నర్సింలు,కొక్కొండ రాములు కొక్కొండ రవి,ఆరట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపగా పలువురు అభినందించారు.

# డంప్ యార్డుపై కదం తొక్కిన నల్లవల్లి గ్రామస్తులు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా నల్లవల్లి గ్రామంలో 27వ రోజు రిలే నిరాహార దీక్షలు జేపీసీ నాయకులు నిర్వహించారు.గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ వద్దంటూ గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. సోమవారం డంపింగ్ యార్డ్ రిలే నిరాహార దీక్షలో కుమ్మరి సంఘం సభ్యులు కూర్చున్నారణు. డంప్ యార్డ్ పై పోరాటం ఉదృతం చేస్తామని జేపీసీ నాయకులు హెచ్చరించారు.

# కొత్తపల్లి లో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కొత్తపల్లి లో గ్రామంలో రిలే నిరాహార దీక్షలు 27వ రోజు కొనసాగిస్తున్నారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారా నగర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు నిలిపివేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డంపింగ్ యార్డ్ కు పోరాటం ఉధృతం చేస్తామని జేపీసీ నాయకులు హెచ్చరించారు. కొత్తపల్లి గ్రామస్తులకు దృశ్య రూపంగా రాబోయే రోజుల్లో డంప్యాడ్ వల్ల కలిగే నష్టాలను ప్రొజెక్టర్ ద్వారా చూపించారు ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, విజయ్ కుమార్, సూరారం మహేష్ కృష్ణ రవి రమేష్ మల్లేష్ నర్సింలు గది నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రజావాణి కి 37 ఫిర్యాదులు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 37 మంది ఫిర్యాదులు వచ్చాయి. కలెక్టర్ ఏవో పరమేశం. జెడ్పి సీఈఓ జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, సివిల్ సప్లై డిఎం అంబాదాస్ రాజేశ్వర్లు ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ వల్ల క్రాంతి సూచించారు. ఎమ్మెల్సీ కౌంటింగ్ వల్ల కలెక్టర్ బిజీ ఉండటంతో ఏవో పరమేశంకు విధులు అప్పజెప్పారని కలెక్టర్ అధికారులకు తెలిపారు. 37 ఫిర్యాదులను సంబంధిత అధికారులకు వెంటనే ఫిర్యాదు చేసి పరిష్కారం అయ్యేలా చూడాలని ఆమె తెలిపారు.

